# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజూల దాసు

తెలంగాణ శుక్రవారం, 21 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 226 పేజీలు 09 వెల : 6/-


మే 7 నుంచి హైదరాబాద్‌లో

## ప్రపంచ సుందరి పోటీలు

- 140 దేశాల ప్రతినిధుల రాకతో హైదరాబాద్‌లో సందడి
- ప్రభుత్వంపై భారం కేవలం రూ.5కోట్లే
- అందాల పోటీలను మహిళాసాధికారతకు ప్రతీకగా చూడాలి: మంత్రి జూపల్లి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం అతిథ్యమివ్వడం మనకెంతో గర్వకారణం అని, తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు పరిచయం చేసే సువర్ణావకాశం దక్కుతుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మే 7వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ అందాల పోటీలను మహిళాసాధికారతకు ప్రతీకగా చూడాలని, రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడడం సరికాదని ఆయన సూచించారు. ఫ్యూచర్ సిటీగా ఎదుగుతున్న హైదరాబాద్ ఈ ఈవెంట్‌కు వేదికగా నిలవడం గర్వం గా ఉందన్నారు. గురువారం బేగంపేట్ టూరిజం ప్లా జాలో మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టూ రిజం కార్పొరేషన్ చైర్మన్ పి.రమేష్‌రెడ్డి, పర్యటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సిఈవో జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టి నా పిజ్కోవా, టూరిజం కార్పొరేషన్ ఎండి ప్రకాష్‌రెడ్డి, కల్చరల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కృష్ణారావు మాట్లాడుతూ తెలం గాణ ప్రాంతం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయ మని, ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు.

## రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఆర్థిక చేయూత



5లో..

# దండకారణ్యం రక్తసిక్తం

- 125కు పైగా గ్రామాల్లో హిడ్మా కోసం సెర్చ్ ఆపరేషన్
- ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 30 మంది మావోయిస్టులు మృతి
- డీఆర్‌జీ జవాన్ కూడా

మూడు నెలల్లో 77 మంది హతం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పచ్చటి అడవులు రక్తసిక్తమయ్యాయి. తాజాగా సరిహద్దు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్‌లో 30 మంది మావోయిస్టులు మృతి చెందారు. కాల్పుల్లో ఓ డీఆర్ జీ జవాన్ ప్రాణాలు కోల్పోయారు. 2026 నాటికి మావోయిస్టుల్లేకుండా చేయాలనే కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాలతో.. దండకారణ్యంలోని ప్రజలకు కంటిమీద కునుకులేకుండా పోతోంది. ఇదిలా ఉండగా మావోయిస్టుల ఏరివేత పేరిట కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లపై ప్రజాసంఘా లు, పౌరసమాజం నుంచి పలు అనుమానాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. బీజాపూర్, దంతెవాడ సరిహద్దు గంగలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ కోసం ఓ ఉమ్మడి బృందం బయలుదేరింది. సమీపంలోని అటవీ ప్రాంతంలో నుంచి కాల్పుల మోత వినిపించగా.. భద్రతా దళాల ఎదురు కాల్పులతో ఆ పరిసర ప్రాంతం దద్దరిల్లింది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్ జిల్లా అడవుల్లో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతదేహాలను సైనికులు స్వాధీనం చేసుకున్నారు. గంగలూరు నుంచి సుమారు 30 కిలోమీటర్లు కాలినడకన వెళ్లిన సైనికులు ఘటనా స్థలం నుంచి తిరిగి రావడానికి నానా అవస్థలు పడ్డారని ఐజీ తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఐఎన్ఎస్ఏఎస్ 303, 315 బోర్, 12 బోర్, బర్మార్ మొదలైన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను తీసుకొస్తున్న జవాన్లకు డీఐజీ కమలోచన్ కస్యప్, బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ ఎదురెళ్లి అభినందనలు తెలిపారు. ఆంద్రి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో డీఆర్జీ బలగాలకు చెందిన జవాను మృతి చెందినట్టు ఎస్పీ తెలిపారు. ఎదురు కాల్పుల్లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, మహిళా కమాండోలు పాల్గొన్నట్టు వివరించారు.

నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే

# బీఆర్ఎస్ ఓడిపోయింది

- కెసిఆర్ తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నా
- 11శాతం వడ్డీకి రూ.1.50లక్షల కోట్ల రుణాలు తెచ్చిన గత ప్రభుత్వం
- ఈ వడ్డీ రేటును 5శాతానికి తగ్గించడానికి ప్రయత్నిస్తున్నా
- ప్రభుత్వఉద్యోగుల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ బకాయిలే రూ.8వేల కోట్ల పైచిలుకు
- నేను సిఎం అయినా.. టెంపర్ కోల్పోలేదు
- కారుణ్య నియామక పత్రాల అందజేత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారం భించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. "కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేర లేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు బీఆర్ఎస్ ను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు



- ఉ.9.30 నుంచి మ.12.30 వరకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్
- ప్రశ్నాపత్రంలోని ప్రతి పేజీపై క్యూఆర్ కోడ్
- ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం(మార్చి 21) నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు టెన్త్ పరీక్షలు జరుగుతా యి. పరీక్ష ప్రారంభ సమయానికి మరో 5 నిమిషాలు అదనంగా అంటే ఉదయం 9.35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్ణయించింది. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, వారిలో 2,58,895 బాలురు, 2,50,508 బాలికలు ఉన్నారు. పదవ తరగతి పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 పరీక్షా కేంద్రాలు ఏర్పా టు చేశారు. ఈ పరీక్షల కోసం 2650 మంది ఛీఫ్ సూపరిడెంటెండెంట్లు, 2650 డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం తెలిపింది. విద్యార్థుల కోసం 040 23230942 ఫోన్ నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ట్రాఫిక్ ఇబ్బందుల నేపథ్యంలో విద్యార్థులు ఉదయం 8.30 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల ప్రారంభానికి ఒకటి రెండు రోజుల ముందు పరీక్షా కేంద్రాలను సందర్శించాలని సూచించింది. అన్ని పరీక్షా కేంద్రాలలో ఛీఫ్ సూపరింటెండెంట్ గదిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పది పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 144 ఫ్లైయింగ్ స్కాడ్‌లను నియమించారు. పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదు. అధికారులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది ఎవరికి పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ అనుమతి ఉండదు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ సబంధించిన ఎటువంటి పరికరాలు పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదు. హాల్‌టికెట్, ఎగ్జామ్ ప్యాడ్, పెన్ పెన్సిల్, షార్ప్‌నర్, ఎరాయిజర్, జామెట్రిక్ పరికరాలతో విద్యార్థులు పరీక్షలకు హాజరుకావచ్చు. ఈ పరీక్షలో ప్రశ్నాపత్రంలోని ప్రతి పేజీపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించారు. పరీక్ష జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలు మూసివేసేలా అధికారులు చర్యలు చర్యలు తీసుకున్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం : పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదు. పరీక్ష విధుల్లో ఉండే అధికారులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది ఎవరూ సెల్‌ఫోన్లు వాడకూడదని అధికారులు తెలిపారు. పది పరీక్ష విధులు నిర్వహించే ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డు ధరించాలి. పరీక్షల విధులు నిర్వహించే సిబ్బందిని పరీక్ష ముగిసే వరకు బయటకి వెళ్లేందుకు అనుమతించరు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ సబంధించిన ఎటువంటి పరికరాలు పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదని తెలిపారు.

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జిహెచ్ఎంసి ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై చార్జిషీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జిహెచ్ఎంసి ఎన్నికల సందర్భంగా బిజెపి నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం చార్జిషీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు.బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొ ట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను



పరిశీలించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
21-03-2025
2

## అవినీతి ఆరోపణలు లేని అర్హులైన వారికే జీజీహెచ్ డైట్ టెండర్ ఇవ్వాలి

### సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డైట్ టెండర్ పై అధికారుల వైఖరిని నిరసిస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్ కోటగల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు భోజనాన్ని అందించే డైట్ టెండర్ పై గత కొద్దిరోజులుగా వార్తాపత్రికల్లో కథనాలు వస్తున్నాయన్నారు. పాత టెండరుదారుడిపై ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇదివరకు కొనసాగిన ప్రభుత్వ ఆసుపత్రి డైట్ టెండరుదారుడు నాసిరకం భోజనం పెట్టాడని, నిధులను స్వాహా చేశాడని ఆరోపణలు ఉన్నాయన్నారు. అయినా ఎలాంటి విచారణ గాని, నిధుల రికవరీ గాని జరగలేదన్నారు. మళ్లీ పాత టెండర్ దారుడికే అప్పగించాలనుకోవడంలో అధికారుల వైఖరిపై ఉన్నతాధికారులు స్పష్టత నివ్వాలన్నారు. పేషంట్లకు నాసిరకం భోజనం పెట్టడం, తప్పుడు రికార్డులతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరగడం ప్రభుత్వ ఆసుపత్రిలో రివాజుగా మారిందన్నారు. ఈ పరిస్థితులను మార్చాలన్నారు. అవినీతి ఆరోపణలు లేని,అర్హులైన వారికే టెండర్ దక్కేలా చూడాలని, రోగులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర నాయకులు కె. సంధ్యారాణి, కే. గణేష్, టి. విటల్, అమూల్య, లలిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస్ పథకం తేవడానికి స్వాగతిస్తున్నాం

### అగ్రవర్ణ పేద కుటుంబాల నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని వర్తింప చేయలి

### రెడ్డి ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టడం పట్ల స్వాగతిస్తున్నామని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రావర్ణ కులాల్లోని పేద నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని రెడ్డి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు కూడా భారత రాజ్యాంగం అందించిన రిజర్వేషన్లు పొందలేక ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లేక ఎన్నో అగ్రవర్ణ కుటుంబాలు ఈరోజు రోడ్డున పడ్డ పరిస్థితులు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు మారినా తెలంగాణ రాష్ట్రంలోని అగ్రవర్ణాల పేదల బతుకులు మారటం లేదని ఆయన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు కోసం ఉన్న ఆస్తులు, భూములు అమ్ముకొని వారి చదువులకు, పెళ్లిలకు,పోషణ కోసమే సరిపోతుందన్నారు. అయినప్పటికీ ఈ ప్రభుత్వాలు అగ్రవర్ణాల పేరుతో ఉన్న మాలోని పేద కుటుంబాల్ని ఏ విధంగా కూడా ఆర్థికంగా గాని ఉద్యోగ పరంగా గాని సంక్షేమ పథకాల ద్వారా గాని ఆదుకున్న దాఖలు ఇప్పటి వరకు లేకపోవడం బాధాకరమన్నారు. పార్టీలు మారినా ప్రభుత్వాలు మారినా మా అగ్రవర్ణ పేదల బతుకులు మారలే దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఇప్పుడైనా మాలోని పేదలను గుర్తించి, మా కష్ట సుఖాలను గుర్తించి పేదరికానికి కులంతో సంబంధం లేకుండా మా పేద బిడ్డల కోసం ఈ సంక్షేమ పథకంతో పాటు భవిష్యత్తులో వచ్చే సంక్షేమ పథకాల్లో తప్పకుండా మాకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వ పెద్దలు, ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల) ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కు, రాష్ట్ర మంత్రివర్గానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక కోర్ కమిటీ చైర్మన్ నాగిర్తి రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక జిల్లా నాయకులు రాజారెడ్డి, మోహన్ రెడ్డి, నర్సారెడ్డి, రవీందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కిషన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, మాణిక్ రెడ్డి, నారాయణ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తీవ్రతను పట్ల తగు జాగ్రత్తలు పాటించాలి

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

### ట్రాఫిక్ సిబ్బందికి కంటి అద్దాలు, వాటర్ బాటిల్స్ పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్



వేసవికాలంలో మండుటెండలో ఉష్ణోగ్రతను తట్టుకోవడంతోపాటు అందుకు తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో ట్రాఫిక్ సిబ్బందికి ప్రతీదినం మండుటెండలో ఎండ తీవ్రతను తట్టుకొని విధులు నిర్వహిస్తున్నారనే ఉద్దేశంతో వారికి కంటికి చలువదానాన్నిచ్చే కంటి అద్దాలను, కూలింగ్ స్టోరేజీ వాటర్ బాటిల్స్ రవీంద్ర ఫార్మసి మెడికల్ ఏజన్సీ వారి సౌజన్యంతో పోలీస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ అతినీలోహిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురి అవుతున్న సందర్భంగా ఈ కంటి అద్దాలను సిబ్బంది ప్రతీ ఒక్కరు తప్పక దరించి సద్వినియోగం పరుచుకోవాలని, వీటి వలన దుమ్ము, దూళి కంటికి ఎలాంటి ప్రమాదం కలుగదని, సిబ్బంది ఎప్పటికప్పుడు మంచినీటి బాటిల్స్ ఉపయో గించుకోవాలని, సిబ్బంది ప్రతీఒక్కరు ప్రజలతో మర్యాదతో వ్యవహరించాలని, సిబ్బందికి ఎలాంటి అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి నారాయణ, సీఐ ప్రసాద్, రవీంద్ర ఫార్మసి అధ్యక్షుడు మధు సుధన్, జనరల్ సెక్రటరీ సుధాకర్, ట్రేజరర్ సాయిలు, ట్రాఫిక్ ఎస్సై లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఫుట్బాల్ టోర్నీకి హరిణి,నక్షత్ర,మాధవి అభినందించిన డీఈఓ అశోక్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా బాలికలు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల వనపర్తి జిల్లాలో జరిగిన అండర్ 14 బాలికల రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్లో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు విజయకేతనం ఎగురవేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా విజయ్ హై స్కూల్లో చదువుతున్న సి. హెచ్. హరిణి యాదవ్, బోర్గం జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న నక్షత్ర, ాధవి తెలంగాణ రాష్ట్ర జట్టులో చోటు సాధించారు. అయితే ఇందులో మాధవికి స్టాండ్ బై లో అవకాశం కల్పించినట్లు తెలిసింది. జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ జిల్లా క్రీడాకారిణీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డి సి ఈ బి సెక్రటరీ సీతయ్య, ఎస్జిఎఫ్ సెక్రటరీ ఎన్. నాగమణి, కమిటీ సభ్యులు బి. గోపీ, జి. వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్

నిజామాబాదు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువారం ఆయన జిల్లా కోర్టు కార్యాలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత ఉంచాలని కలిసి పువ్వుల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పోలీస్ కమీషనర్ ను స్వాగతిస్తూ అభినందించారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ లో గంగాధర్ గౌడ్, జాలయ్యకు రన్నర్ అప్ ట్రోఫీ



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ డబుల్స్ లో నిజామాబాద్ జిల్లాకు చెందిన బి. గంగాధర్ గౌడ్, జాలయ్య ల జోడీ రన్నర్ అప్ ట్రోఫీని సాధించారు. సూర్యాపేట జిల్లా లోని కోదాడలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాల్లో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో డబుల్ విభాగంలో ఈ జోడి ప్రాతినిధ్యం వహించింది. ఇందులో వరుస విజయాలతో ఫైనల్ కు చేరిన వీరిరువురు స్వల్ప తేడాతో ఓటమి చెంది ద్వితీయ స్థానంలో నిలిచి రన్ అప్ ట్రోఫీని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి వాసు, కె. వి. కిరణ్, శ్రీనివాస్ గౌడ్, సాయి రెడ్డి, ప్రకాష్, కోడూరు శ్రీకాంత్ విజేతలను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## పోలీస్ కమీషనర్ను కలిసిన రెడ్ క్రాస్ బృందం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాదు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా పోలీస్ కమీషనర్ బాధ్యతలు చేపట్టిన సాయి చైతన్య ను రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చేపడుతున్న సేవ కార్యక్రమాలను పోలీస్ కమిషనర్కు వివరించారు. కమిషనర్ తలసేమియా పిల్లల కోసం త్వరలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు, నిజామాబాదు డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ రాజేశ్వర్, పి. ఆర్. ఓ బొద్దుల రామకృష్ణ పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ కోచ్ మహిపాల్ రెడ్డిని సన్మానించిన డిఎస్పి సత్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, డి.ఎస్.ఎ స్విమ్మింగ్ పూల్ కోచ్ జి. మహిపాల్ రెడ్డి ని సెవెంత్ బెటాలియన్ డిఎస్పి సత్యనారాయణ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. పోలీసు శాఖలోని ఎస్ ఆర్ డి స్పెషల్ బ్యాచ్ కి చెందిన సుమారు వందమందికి జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల డిఎస్ఏ స్విమ్మింగ్ పూల్ లో మహిపాల్ రెడ్డి స్విమ్మింగ్ లో మెలకువలను నేర్పించారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి, జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ వందమంది ఎస్ ఆర్ డి స్పెషల్ బ్యాచ్ కోసం ఆయన చేసిన సేవలకు గాను డి.ఎస్.పి సత్యనారాయణ చేతులమీదుగా శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి అభినందించారు.

## జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ బిల్లు పై సంబరాలు

### బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రికి, మంత్రి మండలికి ధన్యవాదాలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీలో బీసీ కులగనన బిల్లును ఆమోదం తెలిపి బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచిన సందర్భంగా కాంగ్రెస్ భవన్ వద్ద జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, మాజీ ఎంఎల్సి ఆకుల లలిత, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ పాదయాత్ర చేసిన సందర్భంలో బీసీ కుల గణన చేసి బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన నిర్వహించి బీసీ లకు రిజర్వేషన్ పెంచ్చినందుకు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, పొన్నం ప్రభాకర్ కు, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే బీసీ లకు న్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాతి అని అన్నారు. సీఎం కు రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్.. ఈ సందర్భంగా పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కూలగణన చేసి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ కూలగనన చేపట్టి అసెంబ్లీలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు, పొన్నం ప్రభాకర్ కు, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. దేశంలో కూడా బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని ప్రధాని మోదీ ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఆకుల లలిత మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్ పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రకారం సిట్లు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఫిషెర్మాన్ చైర్మన్ శ్రీనివాస్, డీసీసీ డెలిగేట్ ప్రమోద్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, బింగి మధు సుధాన్, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, గాజుల సుజాత, అపర్ణ, నరేందర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు చింటూ, ఆదె ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ హెడ్ క్వార్టర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నిజామాబాదులోని ఏఆర్ హెడ్ క్వార్టర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా హెడ్ క్వార్టర్స్ లోని డాగ్ స్క్వాడ్, ఎమ్ టీ సెక్షన్, లైబ్రరీ, బెల్ల ఫాం, స్పెషల్ పార్టీ, బీ.డీ టీం, జిమ్ హాల్ లను, తదితర విభాగలను ఆకస్మికంగా తనిఖీ చేసి హెడ్ క్వార్టర్ అంతా కలియతిరిగారు. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకుని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిర్వు ఇన్స్పెక్టర్స్ తిరుపతి ( అడ్మిన్ / ఎన్ టి ఓ ), శ్రీనివాస్ ( వెల్ఫేర్ ), సతీష్ ( హెూమ్ గార్డ్స్ ), శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 21-03-2025


# విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడంపై నిరసన

**పి డి ఎస్ యు ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాల దగ్ధం**

**విద్యారంగానికి అరకొర**

**నిధులు కేటాయించడం సరికాదు**

**బడ్జెట్ ను సవరించి నిధులు పెంచాలి..**

**పిడిఎస్యు డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం సరైనది కాదు... బడ్జెట్ ను సవరించి నిధులు పెంచాలని పి డి ఎస్ యు తెలంగాణ యూనివర్సిటీ నాయకుడు ప్రిన్స్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చింది కాని 23,108 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. మొత్తం 3,04,965 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో ఇది కేవలం 7.57% నిధులు మాత్రమే అన్నారు. ఎప్పటినుంచో విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు విద్యారంగం బాగుపడాలంటే కనీసం విద్యా రంగానికి బడ్జెట్ లో 20% నిధులు కేటాయించాలని కోరుతున్నారు కానీ నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని స్పష్టంగా అర్థమవుతుందని మండిపడ్డారు. ఇప్పటికే దాదాపు 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు కనీస సదు పాయాలు లేక కూనరిల్లుతున్నాయని గుర్తు చేశారు. విద్యారంగం బాగుపడాలంటే ఈ నిధులు సరిపోవు కాబట్టి బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి మరిన్ని నిధులు కేటాయించాలని, తెలంగాణ యూనివర్సిటీ రెండు వందల కోట్లు నిధులు కుడా కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తే.యూ పి డి ఎస్ యూ యూనివర్సిటీ నాయకులు రవీందర్, మోహిత్, హుస్సేన్, రాహుల్, భీమ్, ఆకాష్, తరుణ్ పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఫైర్ ఆఫీసర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా నూతనంగా విధుల్లో చేరిన పి. సాయి చైతన్యను నిజామాబాద్ అగ్నిమాపక శాఖ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# దశదిన ఖర్మకు 50 కేజీల బియ్యం అందచేసిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన ఏర్పుల సత్యనారాయణ గత పది రోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. ఈరోజు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో మాట్లాడి ఏర్పుల సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలి అని అదేవిధంగా పలు రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, గడ్డం వెంకయ్య,గడ్డం మల్లయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,ఎస్సీ కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు గొందిగల్ల గాలయ్య,గడ్డం గాలయ్య,ఏర్పుల యాదయ్య, ఏర్పుల జంగయ్య, ఏర్పుల మునేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మండవలో సిసి రోడ్ శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చిన్న మండవ గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి సిఫారసు మేరకు 9,లక్షల రూపాయలతో సిసి రోడ్ శంకుస్థాపన చేయడం జరిగింది.నాగారపు వెంకట్ నారాయణ ఇంటి నుండి నాగారపు బజారు ఇంటి వరకు. ఈ కార్యక్రమానికి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ లు,చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, చింతకాని మండల నాయకులు మరీదు రామకృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, చిన్న మండవ గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని వెంకటరాములు, ఉపాధ్యక్షులు డోకుపర్తి గోపాలరావు, బీసీ సెల్ అధ్యక్షులు శ్యమాకురి రామారావు, మోచర్ల చంద్రశేఖర్, పర్చగాని సీతయ్య, పర్చగాని నాగేశ్వరరావు,వల్లపట్ల రమేష్,సీపీఐ నాయకులు తుపాకుల సైదులు,గుండ్ల వెంకటేశ్వర్లు, మద్దెల అంజయ్య, మండే శ్రీను, బండి శ్రీను,నాగెల్లి హనుమతురావు తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని బస్టాండ్ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా గ్రామ కార్యదర్శి బి.చిరంజీవి మాట్లా డుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని, బస్టాండ్ దగ్గర చాలామంది ప్రయా ణికులు ఉండటం వల్ల చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రతను పాటించి,మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వ్యర్థ పదార్థాలను ఎవరు వేసినప్పటికీ కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి. శాంతయ్య, పంచాయతీ సిబ్బంది దేశ బోయిన. కొండలు, భహాటం. ఫణిరాజు, కందిమళ్ళ బుచ్చిబాబు, పడిశాలగోపి, మంద రాజ్కుమార్, తురకవెంకటేశ్వర్లు, పడిశాలయ శోద,షేక్. బాషా సాహెబ్, ఓర్సుపుష్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ హాకీ టోర్నీలో జిల్లా జట్టుకు రన్నర్ అప్ ట్రోఫీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మెన్ హాకీ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా జట్టు రన్నర్ అప్ ట్రోఫీని గెలుచుకుంది. గత మూడు రోజులుగా హుజురాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ మెన్ హాకీ టోర్నమెంట్లో నిజామాబాద్ జిల్లా పురుషుల హాకీ జట్టు రెండో స్థానం కైవసం చేసుకున్నట్లు నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు విశాఖ గంగారెడ్డి,సదమస్తుల రమణ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి మాట్లాడుతూ. మున్ముందు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతిభవంతులైన క్రీడాకారులకు ప్రభుత్వం రిజర్వేషన్ లో 2% కోట ఉన్నందున క్రీడాకారులు ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన జిల్లా జట్టు సభ్యులను నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ,కోశాధికారి పింజ సురేందర్,వైస్ ప్రెసిడెంట్ టీ. విద్య సాగర్ రెడ్డి,రిటైర్డు హాకీ కోచ్ హర్షవర్ధన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజు,సంయుక్త కార్యదర్శులు ఎండి జావిద్, ఎండి ఆరిఫ్, చిన్నయ్య,ఈసీ మెంబర్స్, సీనియర్ హాకీ క్రీడాకారులు, నాగేష్, సంతోష్ ఠాకూర్, సుధీర్, కత్తి శీను, నవనీత్,జిమ్మి రవి వీరిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# కృత్రిమ మేధా అమలవుతున్న పాఠశాలలకు చేరిన కంప్యూటర్లు ,ఇతర సామాగ్రి

**జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్.**



టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

జిల్లా యందు కృత్రిమ మేధ ద్వారా ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరాసి కార్యక్రమం అమలు జరుగుతున్న ఏడు ప్రాథమిక పాఠశాలలకు ఈరోజు కంప్యూటర్లు ఇన్వర్టర్లు మరియు ఇతర సామాగ్రి చేరుకుంది. ఇప్పటివరకు సమీపంలోని ఉన్నత పాఠశాలల నుంచి తాత్కాలికంగా మూడేసి కంప్యూటర్లను తరలించి వాటిని వినియోగించారు. ఆధునిక కంప్యూటర్లు కరెంటు కోత లేకుండా ఇన్వర్టర్లు వైఫై కంప్యూటర్ బల్లలు ఇతర నూతన సామాగ్రి రావటంతో పాఠశాలలు పూర్తిస్థాయి కంప్యూటర్ ల్యాబ్ ను సమకూర్చుకోపోతున్నాయి. సమయంలో ఇప్పటివరకు కృత్రిమ మేధ ద్వారా సాధన చేసిన విద్యార్థులకు ప్రగతి పత్రాలని అందజేశారు. వాటిలో తెలుగు గణితము తరగతులు వారు ఎంతసేపు హాజరయ్యారు ఏ స్థాయిలో ఉన్నారు ఏమేమి సాధన చేశారు .ఎన్ని తప్పులు చేశారు. ఎన్ని సరైన సమాధానాలు చెప్పారు అనే సవివరమైన నివేదికలను తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి అందజేయడం జరిగింది. పూర్తిస్థాయి పరికరాలు ప్రభుత్వం ఇంత త్వరగా అందించడం పట్ల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఏడు పాఠశాలలోను చదువులో వెనుకబడిన 3 నుండి 5 తరగతుల విద్యార్థులను 10 మంది చొప్పున గుర్తించి వారికి పెన్ నంబర్లను సహాయంతో కృత్రిమ మేధ ద్వారా తెలుగు మరియు గణితాలను గత నెల 24వ తారీఖు నుండి సాధన చేయించడం జరిగింది. పిల్లలు నేర్చుకోవడంలో ఆసక్తి చూపుతున్నారనిన, కంప్యూటర్లో వినియోగించే పరిజ్ఞానాన్ని చాలా త్వరితగతిన నేర్చుకున్నారని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు తెలియజేస్తున్నారు. స్వల్ప కాలంలోనే విద్యార్థుల్లో గణనీయమైన ప్రగతి, పాఠశాలకు హాజరవటానికి ఉత్సాహం వ్యక్తం అవుతుందని తెలియజేశారు.

జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ మాట్లాడుతూ తగిన సంఖ్యలో కంప్యూటర్లు అందుబాటులోకి వస్తున్నందున ఈ కార్యక్రమాన్ని మరింత మంది విద్యార్థులకు విస్తరించి ఎక్కువ మందికి కృత్రిమ మేధ ద్వారా కనీస సామర్థ్యాల సాధన కార్యక్రమాన్ని విస్తరిస్తామని తెలియజేశారు. ఇప్పుడు విద్యార్థులు పెద్దవారైన తర్వాత జీవితంలోని అన్ని రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం తప్పనిసరిగా మారానున్నందున దానికోసం ఇప్పుడే వారికి తర్ఫీదు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుల మీద ఉపాధ్యాయుల మీద తమ పిల్లలను కూడా కృత్రిమ మేధ తరగతులకు అనుమతించాలని ఒత్తిడి చేస్తున్నారని ఇది చాలా శుభ పరిణామమని అన్నారు.

# మొదటి ర్యాంక్ సాధిస్తే తులం వెండి బహుమతి



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

10 తరగతి పరీక్షల్లో తరగతి మొదటి ర్యాంక్ రాదిస్తే తులము (10 గ్రాములు) వెండి బహుమతి అందిస్తాని గుంజలి గ్రామానికి చెందిన పియంపి డాక్టర్ వేణు, 10 వతరగతి విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.గుంజలి జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు.ఈ సందర్బాముగా గుంజలి గ్రామానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు 10 వతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిసి,10 వ తరగతిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన వారికి తులం వెండి బహుమతిగా అందిస్తానని అన్నారు.అంతేకాకుండా ఐ ఐ ఐ టీలో ర్యాంక్ సాధించాలని విద్యార్థులను కోరారు.కార్య క్రమంలో డాక్టర్ గంగన్న, చామంతుల శ్రీనివాస్, గంగరెడ్డి, సలీమ్,జిసి ప్రతాప్, మరియు ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటీలకు రాష్ట్ర బడ్జెట్ పెద్ద తేడా లేదు

**మండల బీజేపీ అధ్యక్షులు కొండా గోపి.**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఉంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు భుజాలు ఎగేరెసుకోవడం బల్లాలు కొట్టడం చూస్తుంటే 20% కమిషన్ కొరకే అన్నట్లు ఉంది. 1సం "కాలం గడుస్తున్నా రేషన్ కార్డు ఇవ్వడానికి దమ్ము లేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి బడ్జెట్ పెట్టేరు అంటే అంకెల గారడీ తప్ప అభివృద్ధి శూన్యం. ఈ ఒక్కసారి అయినా ఎలక్షన్స్ ముందు నిరుద్యోగులకు విద్యార్థినిల కు ఇచ్చిన హామీలకు బడ్జెట్ కేటాయించకుండా బడ్జెట్ సమావేశం ముగిచడం బాధాకరం. తెలంగాణ అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక శాఖ మంత్రి భట్టి బడ్జెట్ లాగా ఉంది. గతంలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను ఒక కుటుంబం దోచుకుంది అనుకుంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో బడ్జెట్ ను నాలుగు కుటుంబాలకే పరిమితం అవుతుంది అనడానికి ఈ బడ్జెట్ ఉదాహరణ.కామారెడ్డి బీసీ డీక్లరేషన్ సభలో బీసీ లకోసం 20.000కోట్లు బడ్జెట్ లో కేటాయిస్తాము అని చెప్పి ఇప్పుడు బడ్జెట్ లో సగం కూడా కేటాయించలేక పోతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో తప్ప చేతల్లో గుండు సున్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం విద్యార్థులను నిరుద్యోగులను రైతులను మహిళలను వృద్ధులను వికలాంగులను వితంతువుల ఉద్యోగుల ఓట్లే పరామవధిగా భావించి అమలు కానీ 6గ్యారెంటీ లను 420హామీలను ప్రకటించి ఎన్నికలకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను అమలు చెయకుండా నిమ్మకు నిరీత్తినట్లు ఉండటం చాలా దూర్మార్గమైన చర్యగా భారతీయ జనతా పార్టీ భావిస్తున్నాం.ఈ బడ్జెట్ అంకెల గారడీ తప్ప తెలంగాణ ప్రజలకు ఒరేగేదేమి లేదు. ఈ బడ్జెట్ లో ఎప్పుడైతే నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనా నిరుద్యోగ భృతి అంశాలపై చర్చ్ లేకపోవడం చాలా శోచనీయం ..ఆరు గ్యారంటీ లలో భాగమైన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఊసే లేకపోవడం దారుణం మని ఈ ప్రభుత్వానికి ఉద్యమకారుల ఉసురు తప్పకుండా తగులుతుంది అన్నారు ఎన్నికల ముందు . విద్యార్థిని లకు ఇస్తాము అన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్కూటీ ల గురించి చర్చ లేకపోవడం గమనార్హం.%ఒ%పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలపై చర్చ లేకపోవడం ఈ ప్రభుత్వం బాల బాలికలకు విద్యను దూరం చెయ్యడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది అనడానికి ఈ బడ్జెట్ ఒక ఉదాహరణ.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ను పెంచాలి

**తులం బంగారం కూడా ఇవ్వాలి**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బిడ్డల వివాహాల కోసం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో అందజేస్తున్న లక్ష 116 ను మరింత పెంచాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే మాట్లాడుతు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద లక్షనూటపాదహారు రూపాలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అమౌంట్ మొత్తాన్ని పెంచడంతో పాటు ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం కూడా ఇవ్వాలని,సంవత్సరం కాలం గడుస్తున్నా తులం బంగారానికి మోక్షం కలుగలేదని ఏద్దేవా చేసారు. చెక్కుల జారీ విషయంలో కూడా జాప్యం జరుగుతుందని, మిత్తికి తెచ్చిన డబ్బులకు సగం వడ్డీయే అయితే ప్రయోజనం ఉండదని,అప్పై చేసుకున్న రెండు నెలల కాలవ్యవధిలో చెక్కులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. అనంతరం సౌత్, నార్త్ జోన్లకు చెందిన 565 మంది లబ్దిదారులకు రూ. 5,65,65,540/- (అక్షరాలా ఐదు కోట్ల అరవై ఐదు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల నలపై రూపాయలు) విలువ గల చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,-రాజా మాజీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
21-03-2025


# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ తో కలిసి అమృత్ 2.0 పనుల ప్రగతిపై సమీక్ష**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు వీలుగా ఆయా పథకాల కింద నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ అధికారులకు సూచించారు. గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లతో కలిసి అమృత్ 2.0 పథకం పనుల ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. సుమారు 400 కోట్ల రూపాయల విలువ గల పనులకు గత జనవరి నెలలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి షబ్బీర్ అలీ ఇతర ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసిన విషయం విధితమే. ప్రస్తుతం ఆ పనులు ఏ దశలో కొనసాగుతున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిధుల కొరత ఎంతమాత్రం లేదని, పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ప్రస్తుత వేసవి సీజన్లో నగరంలో ఇంటింటికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. రోడ్లు, ఇతర పెండింగ్ పనులను పూర్తి చేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సుదీర్ఘ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న నిజామాబాద్ మాస్టర్ ప్లాన్ గురించి కూడా ఉన్నతాధికారులతో ఇటీవలే చర్చించామని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే నిజామాబాద్ నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా అధికారులు ప్రజోపయోగ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇతర మున్సిపాలిటీలతో పోలిస్తే నిజాంబాద్ నగరపాలక సంస్థ పనితీరు కలెక్టర్ పర్యవేక్షణలో ఎంతో బాగుందని షబ్బీర్ అలీ ప్రశంసించారు. ప్రస్తుత రంజాన్ మాసంలో ఎలాంటి ఫిర్యాదులకు తాగు లేకుండా శానిటేషన్ పండ్లను జరిపిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో నుడా ఛైర్మన్ కేశ వేణు, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులు సమర్ధవంతంగా పని చేసి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి





**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్**

**టీజీవోస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన మహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

వివిధ శాఖలలో పనిచేస్తున్న అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, సంఘం అమృత్ కుమార్ ఆధ్వర్యంలో ఐడిఓసి లో ఏర్పాటు చేసిన నిజామాబాద్ జిల్లా డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా అధికారులు విధి నిర్వహణలో సమర్ధవంతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లి అర్హులకు పథకాలు చేరే లా కృషి చేయాలని సూచించారు.టిజీవో సంబంధించిన చాలా సమస్యలు గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్నాయని, ఆర్థికపరమైన బిల్లులు ఇప్పటి వరకే కొన్ని పరిష్కారం చేసామన్నారు.మిగిలిన సమస్యలు కూడా విడతల వారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా టీజీవో బాధ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నుడా ఛైర్మన్ కేశవేణు, టీజీవో రాష్ట్ర కార్యవర్గం, జిల్లా కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు సంబంధించిన మెటీరియల్ పంపిణి చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మనోహర్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

లచ్చగూడెం లో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని లకు జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్ బాబుపరీక్షలకు సంబంధించిన మెటీరియల్ బహుకరించడం జరిగింది.కిలారు మనోహర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో పదవ తరగతి పాస్ అవ్వాలని మీ తల్లిదండ్రులకు విద్యాబుద్దులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆయన సూచనలు ఇచ్చారు.కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ కాంత కుమారి,టీచ్చర్స మరియు ఆత్మడైరెక్టర్ కోప్పల గోవిందరావు పాల్గొన్నారు.

# చిన్న మండవ గ్రామంలో చేతిపంపు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారి ద్వారా చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో పాస్టర్ తంగిరాల యోహాన్, గుండ్ల సుధాకర్ చేతుల మీదగా చేతి పంపు ప్రారంభోత్సవం చేయడం జరిగింది.గ్రేస్ సర్వీస్ సొసైటీ ఈ సీజన్లో ఎర్రుపాలెం,మధిర,చింతకాని మండలాలలో పదికి పైగా బోర్లు వేయడం జరిగింది. సమస్తవారు చేసినపనులను ఎంతగానో అభినందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ జాన్,బోనకల్లు పాస్టర్ ఎర్నెస్ట్ పాల్,నరేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ కేటీఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు




**కాంగ్రెస్ నాయకులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నాలుక చీరేస్తం**

**అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నావ్**

**పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరావు**

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యండి అంజద్ అలి**

**మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

టిఆర్ఎస్ పార్టీ రజోత్సవాల సన్నాహక సమావేశానికి సూర్యాపేటకు వచ్చి కాంగ్రెస్ నాయకులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నావు ఖబర్దార్ కేటీఆర్ నోరు అదుపులోకి పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు.గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరావు మాట్లాడుతూ పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన నీవు హుందాగా మాట్లాడాల్సింది పోయి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు.మేం తలుచుకుంటే నీ కంటే ఎక్కువ భాష మాట్లాడొచ్చు ప్రజలు అన్ని గమనిస్తున్నారు. అధికారం పోయి నీవు మతి భ్రమించి మాట్లాడుతున్నావు .ప్రజాస్వామ్యంలో హుందాగా ఉండాలని సూచిస్తున్నాము లేకపోతే నీకంటే ఎక్కువ మేము మాట్లాడగలమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం,చివ్వేంల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు రుద్రంగి రవి,నాగుల వాసు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు రెబల్ శీను, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, జిల్లా.కాంగ్రెస్ సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి దివ్య, యువజన కాంగ్రెస్ నాయకులు సిరివెళ్ల శబరినాద్, జిల్లా సేవాదాల్ మహిళ అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతల, పట్టణ కాంగ్రెస్ నాయకులు సంజయ్, పిడమర్తి శంకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చదువు సంస్కారం అనే కవచాలతో సమాజంలోకి అడుగుపెడుతున్నారు

**పాఠశాల విద్య ప్రగతికి పునాది**

**సారంగాపూర్ జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ సత్యనారాయణ**

**స్ఫూర్తిదాయకంగా ఎస్ఎస్సి విద్యార్థుల వీడ్కోలు సమావేశం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పాఠశాల విద్య ప్రతి మనిషి ప్రగతికి బలమైన పునాది అని, ఈ దశలో విద్యార్థులు పరిశ్రమకు, సహనానికి, ఏకాగ్రతకు ఎంత అలవాటు పడితే అంత గొప్ప వాళ్ళుగా ఎదుగుతారని సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ సల్ల సత్యనారాయణ అన్నారు. పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమీ ఎరగని పసిపాపల్లా పాఠశాలలో చేరిన మీరు చదువు, సంస్కారం అనే కవచాలతో సమాజంలో అడుగుపెడతారని ఆయన విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. పదవ తరగతి, 9వ తరగతి విద్యార్థులు తమ పాఠశాల జీవితం గురించి, ఉపాధ్యాయులు చూపించిన అభిమానం గురించి ఉద్వేగంగా మాట్లాడారు. నిర్భయంగా, ప్రశాంతంగా, ఉత్సాహంగా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు గర్వించేలా ఫలితాలు తీసుకురావాలని ఉపాధ్యాయులందరు విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి సంస్థ పక్షాన విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, డి. గోపాల్, మహమ్మద్ జావిద్, స్వరూప, ఘనపురం దేవేందర్, డాక్టర్ గంగాధర్, కృష్ణంరాజు, అనిత, లలిత, శ్రీలత, సుజాత, విద్యాసాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ మట్ట చరణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

డాక్టర్ మట్టచరన్ ఆధ్వర్యంలో,ర్మూర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.మాక్లూర్ మండలపరిది మానిక్ బండార్ చెక్క ఎంజిఆర్ ఫంగ్షన్ హాల్ వద్ద, పియంపి డాక్టర్ మట్ట చరణ్ ఆధ్వర్యములో,తన స్నేహితులోతో కలిసి,ఆర్మూర్ నియోజక వర్గం ఎంఎల్ఎ పైడి రాకేష్ రెడ్డి వేడుకలు కేక్ కట్ చేసి జరుపుకొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ,పైడి రాకేష్ రెడ్డి 100 నూరేళ్లు ఆరోగ్య సుఖసంతోషాలతో యుండి ఎమ్మెల్లేనే కాకుండా, మంత్రి పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలన్నారు. అనంతరం పండ్లపంపిణి చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్ చరణ్ తోపాటు నితీన్,వసంత,నవీన్,ఉమేష్, శ్రీకాంత్, ఉదయ్, పల్నాటి రవి యోగేష్, ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధన్పాల్

**66 మంది లబ్ధిదారులకు రూ.18,93,000ల విలువగల చెక్కులు అందజేత**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్పాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స పొందిన బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 66 మందికి 18,93,000 రూపాయల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తును సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని, లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గడిచినా చెక్కులు రాలేదని, ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శుక్రవారం, 21-03-2025



## రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఆర్థిక చేయూత

**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ**
**అధిక నిధులు కేటాయిస్తుంది**
**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు**
**డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు**
**ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల ద్వారా వారి దామాషా ప్రకారం ప్రతి ఒక్కరికి**
**ప్రభుత్వం అండగా ఉంటుంది**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, అనసూయ**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారం మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం పరిధిలో లక్ష్మీనరసింహాపురం, కోడిపుంజుల తండా, మొట్ల తిమ్మాపురం, కోటగడ్డ, కొత్తగూడెం మండలం గాంధీ నగర్ గ్రామాలలో అంతర్గత రోడ్లు, బ్రిడ్జిలు, పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, లతో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని లక్ష్మీనరసింహాపురంలో మూడు కోట్లతో నిర్మాణం, కోడిపుంజుల తండాకు కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు రోడ్ల నిర్మాణం, మొట్ల తిమ్మాపురం లో రెండు కోట్ల తో వంతెన నిర్మాణం, కోట గడ్డ లో 4.72 లక్షలతో రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు పట్టణాలు అనే తేడాలు లేకుండా అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుందని అందులో గిరిజన గ్రామాల ప్రజలు సౌకర్యార్థం అంతర్గత రోడ్ల నిర్మాణం విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలను చేపడు తుందని అన్నారు,ఇండ్లు లేని నిరుపేదలకు చేయూతను అందించడానికి ప్రతి నియోజక వర్గానికి 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటు న్నామని, యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాల యువతకు నాలుగు లక్షల ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని, మహిళలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను కల్పిస్తూ, అండగా ఉంటున్నామని,ఐ టి డి ఎ పరిధిలోని గిరిజన గ్రామాలలో సోలార్ పవర్ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు వివిధ సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు,రైతు భరోసా, రైతు రుణమాఫీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు, కొత్తగూడెం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో గిరిజన ఆశ్రమ సంక్షేమ ఉన్నత పాఠశాల కాలేజ్లలో జగతి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు, ఆసక్తితో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు,రైతు వేదికలో ఆడపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వాటి ద్వారా ఆడపడుచులు గౌరవప్రదంగా ఉంటున్నారు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి, ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, జిల్లాలోనీ తన నియోజకవర్గం లో అంతర్గత రోడ్లు, నిర్మాణం ,వంతెనల నిర్మాణం వివిధ అభివృద్ధి పనులకు సుమారు 10 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం సంతోషకరంగా ఉందని, బయ్యారం పెద్ద చెరువును ఆధునికరించాలని, నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్, రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, సంబంధిత ఉన్నత అధికారులు, మూల మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థ రవి కుటుంబానికి అండగా ఉంటుంది

**కానిస్టేబుల్ మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేసిన ఎస్పీ రాజేష్ చంద్ర**



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ వడ్ల రవి మృతి పట్ల జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ రవికుమార్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందడం బాధాకరం అని,కానిస్టేబుల్ రవికుమార్ ను కోల్పోవడం డిపార్ట్మెంట్ తీరని లోటన్నారు.విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మార్చూరీ లో ఉన్న కానిస్టేబుల్ వడ్ల రవికుమార్ మృతదేహాన్ని గురువారం సందర్శించి తీవ్ర దిగ్భ్రాంతి సంతాపం వ్యక్తం చేశారు.కానిస్టేబుల్ రవికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఎల్లప్పుడూ పోలీస్ వ్యవస్థ మీ కుటుంబానికి అండగా ఉంటదని తెలియజేసారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రంజాన్ ఉపవాస దీక్షల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నగరం లోని వన్ టౌన్ పీఎస్ పరిధిలో గల కచ్చియా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ విందులో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ తో పాటు నిజామాబాద్ ఏ.సీ.పి శ్రీ రాజ వెంకట్ రామ్ రెడ్డి, వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ, మత పెద్దలైన యూనిస్ సాబ్, యాసీన్ సాబ్, సిద్దిక్ సాబ్, ఇస్మాయిల్ సాబ్, ఇద్రీస్ బాయ్, షకీల్ పాషా, మహమ్మద్ యాసిన్ తరాడియా తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్...పేదలకు వరం...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవుల రాం రెడ్డి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ముఖ్యమంత్రి సహాయనిది (సీఎంఆర్ఎఫ్) తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు రావుల రాంరెడ్డి అన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ప్రత్యేక చొరవతో చిన్న గూడూరు మండలంలోని ఉగంపల్లి (మంచా తండా) గ్రామానికి చెందిన లబ్ధిదారునికి చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబెడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాంరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కును అందుకున్న లబ్ధిదారుడు డిఎస్ లకపతి రామచంద్రనాయక్ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి, ఉగ్గంపల్లి గ్రామ అధ్యక్షులు గండ్ల భద్రయ్య, ఉపాధ్యక్షులు డిఎస్ మేఘ్య, సేవాలాల్ అధ్యక్షులు జగన్, నాగ్యా, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రావణ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులంచ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ కార్యదర్శి బి. చిరంజీవి పరిశీలించారు. పనులకు ఎంత మంది వస్తున్నారు, ఏ ఏ పనులు చేస్తున్నారు మొదలగు విషయాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కూచిపూడి రవి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా 21వ మహాసభల్లో నూతన కమిటీలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా చింతకాని మండలం కోడుమూరు గ్రామానికి చెందిన కూచిపూడి రవి ను ఎన్నుకోవడం జరిగింది.

## ఘనంగా ఈటెల రాజేందర్ 61వ జన్మదిన వేడుకలు...



**శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ 61'వ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ నాయకుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ఈటెల రాజేందర్ నివాసానికి బయలుదేరి వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి, కేక్ కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, తదనంతరం కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఒక్కొక్కరిగా ఈటెల రాజేందర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అభిమాన నాయకుడు అన్నా అంటే నేనున్నానని భరోసానిచ్చి బాంధవుడు, మన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుం టున్నానన్నారు. వారు ఈ రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తూ ఎన్నో ఉన్నత పదవులను పొందాలని ఈ రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర మన ఈటెల రాజేందర్ అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్కనపల్లి సూర్యరావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, నియోజక వర్గంలోని వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక అవాస్తవ ఆరోపణలు

**విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి స్పష్టం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే బిజెపి జిల్లా అధ్యక్షుడు అసత్య, అవాస్తవ ఆరోపణలకు వొడిగట్టాడని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి చేసిన అసత్య ఆరోపణలను తిప్పికొడుతూ గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో ఇటుక బట్టి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు దినేష్ చేస్తున్న ఆరోపణలో ఏమాత్రం వాస్తవం లేదని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక అనవసరమైన ఆరోపణలకు వోడిగట్టాడన్నారు. అదేవిధంగా ప్రాణహిత చేవెళ్ల 21వ ప్యాకేజీ పనుల్లో డిజైన్ మార్పు ఉండదని, పాత డిజైన్ ప్రకారమే లిఫ్ట్ పనులు జరుగుతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా మంచిప్ప చెరువు కట్ట ఒక మీటర్ ఎత్తు పెంచే అవకాశం ఉందని, దాని ద్వారా సమీప గ్రామాల భవిష్యత్తును పరిగణలోకి తీసుకొని పనులు చేస్తారన్నారు. ఎత్తు పెంపు వల్ల గ్రామాలకు ఎలాంటి నష్టం ఉన్నదన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్యాకేజీ పనుల కోసం రూ.600 కోట్లతో పనులకు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే నిధులు వస్తాయన్నారు. ఇకపోతే తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్చే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకమని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సబ్బండ వర్ణాలకు ఆమోదయోగ్య పాలన అందిస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బుచ్చన్న

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజమాబాద్ జిల్లాకు చెందిన ఎస్సి 57 కులాల రాష్ట్ర అధ్యక్షుడు నీరగొండ బుచ్చన్న కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పై బిల్లు ప్రవేశపె ట్టినందుకు గాను సీఎం రేవంత్ రెడ్డిని హైద రాబాద్‌లో అసెంబ్లీ సమావేశాల అనంతరం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో బుచ్చన్న వెంట జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేష్, లక్ష్మీ నరసయ్య తదితరులున్నారు.

## పోచారంలో సీఎం,ఎమ్మెల్యే, మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మండలంలోని పోచారం గ్రామంలో ఎస్సీ వర్గీకరణకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మాజి మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ఎమ్మార్పిఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు ఎమ్మార్పిఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల్ ప్రధాన కార్యదర్శి దండెం సాయిలు (కుమార్),గ్రామ పార్టీ అధ్యక్షులు జక్కు చిట్టిబాబు, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాడేం అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బజానోళ్ల పెద్ద గంగారాం,కాషా విరస్వామి,బజానోళ్ల నవీన్,బెజ్జంకి కుమార్,ఆలూర్ శంకర్,జక్కు రాజ కుమార్, గంగాధర్,సున్నం అశోక్,తాడేం అబ్బయ్య,తాడేం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## కుర్నాపల్లిలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర శాసనసభలో ఆమోదం పొందిన నేపథ్యంలో ఎడపల్లి ఎమ్మార్పిఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు.ఈ మేరకు కుర్నాపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులుకాల్చి స్వీట్లుపంపిణీ చేసి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మార్పిఎస్ జండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కొండ్ర పాండు, చెవుల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు, ఎమ్మెస్పి నాయకులు జాదవ్, ఫకిరా, నాయక్, సురేష్ మాదిగ,చందు,కిన్నెర మోహన్, అంజయ్య,లక్ష్మణ్, అబ్బయ్య, భాను ప్రసాద్, గంగాధర్, దేడి పాల్,తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రజా ప్రభుత్వం బడ్జెట్‌లో పేదల సంక్షేమానికి పెద్దపీట...

**" అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2025 - 2026 ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ని, సహచర మంత్రివర్గ మండలిని అభినందిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, రవళి రెడ్డి. అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ రూ.3,04,965 కోట్లతో రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్ గా ఉన్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంకు రూ.1,143 కోట్లు కేటాయించగా.. గ్యాస్ సిలిండర్ రాయితీకి రూ.723 కోట్లు కేటాయించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు రూ.600 కోట్లు, విద్యుత్ రాయితీకి రూ. 11,500 కోట్లు, రాజీవ్ యువ వికాసం పథకంకు రూ. 6వేల కోట్లను బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశామని, 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ జరిగిందన్నారు. వ్యవసాయ చరిత్రలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం గొప్ప మైలు రాయిగా నిలిచిందన్నారు. విద్య, వైద్యం సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. ఎస్సీ సంక్షేమం కోసం రూ.40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ.11,405కోట్లు, మైనారిటీ సంక్షేమం కోసం రూ.3,591 కోట్లు దాదాపు 72,397 కోట్లు కేటయించడం హర్షణీయమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పశు సంవర్ధక ప్రాముఖ్యత కల్పించారన్నారు. సబ్బండ వర్గాలకు అండగా ప్రజాప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువుఅయ్యిందని అన్నారు. మహిళా, శిశు సంక్షేమం కోసం రూ.2,862 కోట్లు కేటాయించడం జరిగిందని, పేదల దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాలు లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు అన్నారు. గత ప్రభుత్వం మహిళా సంక్షేమానికి వివక్ష చూపితే ఈ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, వారి ఆర్థికాభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం సంతోషదాయకం అన్నారు. కేటీఆర్..హరీష్.. అవాకులు చెవాకులు ప్రజలు గమనిస్తున్నారన్నారు అని అన్నారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ పార్టీ ప్రసంగం అన్నారు. గవర్నర్ ప్రసంగం ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ లైన్ లోనే మాట్లాడతారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు మంత్రిగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పలుకులే గవర్నర్ పలుకుతారాని చిన్న విచక్షణ జ్ఞానం లేకుండా పోయిందన్నారు. మీరు చేసిన దరిద్రపు పాలనలో చేసిన అప్పులకే 15 నెలల్లోనే 90 వేల కోట్లు పోయిందన్నారు. మీ హయాంలో ఏ వర్గంకు న్యాయం చేసారు, అన్ని వర్గాలను మోసం చేసారని అన్నారు, అనేక పాఠశాలలు మూసి వేశారు, విద్యార్థులను మోసం చేసారు, విద్య రంగాన్ని భ్రష్టు పట్టించారు. ప్రజా ప్రభుత్వంలో 58 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగం భృతి, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఐదు సంవత్సరాలు నట్టేటా ముంచారు. నిరుద్యోగులు ఇప్పుడు ప్రజాప్రభుత్వంలో పండుగ చేసుకుంటున్నారని, దాదాపు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. నిరుద్యోగులు న్యాయం చేకూర్చే విధంగా ప్రతి నోటిఫికేషన్ ను పకడ్బందీగా, ప్రణళికబద్దంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాము అన్నారు. ఈ బడ్జెట్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ఆరు గ్యారంటీలకు పెద్దపీట వేశారన్నారు. అబద్దపు విమర్శలను తిప్పి కొడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం మా బాధ్యత. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం అని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2050 అనే ప్రణాళికతో సీఎం పాలనను ముందుకు నడిపిస్తున్నారు. నేడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిణామం 200 బిలియన్ డాలర్లు. రాబోయే ఐదేళ్లలో ఐదు రెట్లు అభివృద్ధి చేసి 1000 బిలియన్ డాలర్లు ఉండేలా కార్యాచరణ ఉంటుందన్నారు...

## మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు...

**శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్...**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శామీర్ పేట మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ స్వగృహము నందు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ రాజేందర్ ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు .ఈ పుట్టినరోజు వేడుకలలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్.నాగేంద్ర, కొల్లా. శంకర్, వేముల. మహేష్,కలిగినీడి ప్రసాద్, అడబాల.షణ్ముఖ,సురేంద్రనాథ్, సిద్ధినేని శివ,బి.ఎన్, మల్లికార్జున, పులగం సుబ్బు, తదితరులు పాల్గొన్నారు...

## కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు

**ఎగ్జిక్యూటివ్ మెంబర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జె.అఖిల రావు...**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ కు ఈ నెల 27 న జరగుతున్న ఎన్నికలలో భాగంగా న్యాయవాది జె.అఖిల రావు, సీనియర్ న్యాయవాదులు, తన తోటి సహచర న్యాయవాదుల తో పాటు కలసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు జీపీ రాజేశ్వర్ రావు, నవనీత్ రావు, దండే శ్రీనివాస్ రావు, ప్రకాశ్ రావు, తాండ్రా రమేష్ గౌడ్, వినోద, ఆదిత్య, విష్ణువర్ధన్ రెడ్డి, రాధాకృష్ణ, యాదయ్య, రాజేశ్ తదితరులు పాల్గొనడం జరిగింది...

## రూ. 7.65 లక్షలకు ఎడపల్లి తై బజార్ వేలంపాట...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని జిపి లో నిర్వహించిన గురువారం వారంతపు సంత తై బజార్ వేలం పాటలో రూ. 7.65 లక్షలకు రుద్రూర్ కు చెందిన అంజద్ అనే వ్యక్తి దక్కించుకొన్నారు. ఈ వేలం పాటలో 7 కాంట్రాక్టర్లు పాల్గొని పోటాపోటీగా వేలం పాటను పాడగా అంజాద్ అనే వ్యక్తి అత్యధిక ధరకు తై బజార్ ను దక్కించుకొన్నారు. ఇందులో ఎంపీవో మన్మోహన్ శాస్త్రి,సెక్రటరీ నాగరాజు గౌడ్, తదితరుల పర్యవేక్షణలో వేలంపాట కొనసాగింది.

## ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడులను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాన్కంపేట్ శివారులోని శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈటల మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఇందులో ప్రధాన కార్యదర్శి జనార్దన్, సంయుక్త కార్యదర్శి సున్నపు అశోక్,ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్, ఆంజనేయులు, దేవేందర్,లింగం తదితరులున్నారు.

## ఎమ్మెల్యే..?నీ అవినీతి మోసాలను,అక్రమాలను బారాబర్ బయట పెడతాం

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా?**

**వంద పడకల ఆసుపత్రి కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా?**

**ఐడిపిఎల్ ఫ్యాక్టరీలోకి వెళ్లి గుడిసెలు వేసుకుందామని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా?**

**మోసగాడు మాధవరం...**

**ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా? వంద పడకల ఆసుపత్రి కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా? ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మిస్తానని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా? మూతబడిన ఐడిపిఎల్ ఫ్యాక్టరీలోకి దౌర్జన్యంగా వెళ్లి గుడిసెలు వేసుకుందామని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా? అమాయక ప్రజలు నీవు చెప్పిన మోసపూరితమైన మాటలు నమ్మి, ఓట్లేసి నిన్ను గెలిపించారు, ఇప్పుడు మోసపోయారు. నీ మాటలు నమ్మే కదా ఓట్లు వేసి నిన్ను బలంగా గెలిపించారు. ఇప్పుడు వీళ్లందరి పరిస్థితి ఏంది. వీళ్ళందర్నీ నువ్వు మోసగించినట్లే కదా...!? ఇన్ని మోసాలకు పాల్పడిన నిన్ను మోసగాడు మాధవరం కృష్ణారావు అని ఎందుకు పిలవరాదు? అంటూ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్రంగా ఆగ్రహించారు. గురువారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నీవు పట్టుమని ఒక గంట సేపు నీ కార్యాలయంలో కూర్చున్నావా? అటు పేద ప్రజలు నివసించే మురికివాడల ప్రాంతాల్లోకి వెళ్లి పట్టమని ఒక గంట పాటు వారి సమస్యలు తెలుసుకున్నావా? అని ఎద్దేవా చేశారు. గత కొన్ని ఏళ్ల క్రితం మాజీ కౌన్సిలర్ గా ఉన్నప్పుడు నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటి? ప్రస్తుతం ఇప్పుడు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటో..! ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులకు, ఈడి అధికారులకు మాత్రమే తెలుసునని అన్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్యకర్తలు, నియోజకవర్గం కార్యకర్తలకు నిత్యం అందుబాటులో అంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలు ఎవరొచ్చినా వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఆదరిస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. ప్రతిరోజు ఉదయం ఒక అర్ధగంట ఉంటే చాలు, ఆ తర్వాత నువ్వు ఎక్కడ వెళ్తావో, ఏం చేస్తావో ఎవరికీ తెలియదు, కేవలం నీకు, నీ అనుచరులకు మాత్రమే తెలుసు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, కూకట్పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లిగారి లక్ష్మయ్య, కూకట్పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, గజానంద్, జెల్లా శివా, పాల్గొన్నారు...

## అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు చంద్రా రెడ్డి హితవు**

**మహిళా మణులు అందరికి శుభాకాంక్షలు.. చంద్రా రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి






మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతూ ఆర్థికంగా స్థిరపడాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రా రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం మహిళా గ్రూప్ సభ్యుల సమక్షంలో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహిళలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు కేకులు కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్. ఇంద్రసేనా , సిఓ సుజాత టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు మంజుల, పద్మావతి, పాపిరెడ్డి నగర్ ఎస్.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు వి. శోభరాణి , కార్యదర్శి వెంకటలక్ష్మి కోశాధికారి సౌజన్య పాపిరెడ్డి నగర్ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి ఆర్పీ రాణి , కవిత, ఎల్లకొండ శ్వేత గుప్త తో పాటుగా మహిళా గ్రూప్ లీడర్లు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాక్లూర్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్లే జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్
మండల బీజేపీ శాఖ ఆధ్వర్యములో ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగ జరుపుకొన్నారు. ముందుగా మాక్లూర్ కేంద్రములో గల శ్రీ అయ్యప్పసహిత, శ్రీ ఆంజనేయ పంచాయతన సహిత, శ్రీశ్రీశ్రీ రుక్మిణి పాండురంగ విఠలేశ్వర దేవత మందిరములో, అర్చన, అభిషేకం, పూజకార్యక్రమం, మండల బీజేపీ అధ్యక్షురాలు గంగోని మాదారి మమత, మండలనాయకులు, బీజేపీ కార్యకర్తలు నిర్వహించారు. అనంతరం మాధపూర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుకొన్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణి చేశారు .కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
21-03-2025



# పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

### ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు తగిన ఏర్పాట్లను చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మరిపెడ మండలం సూర్యాపేట రోడ్డులో గల కేజీవిబీ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహంలో పాఠశాలలలో తగిన సౌకర్యాలు కల్పిస్తూ రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, డైట్ మెనూ పక్కాగా పాటించాలని, సూచించారు,రాష్ట్రస్థాయిలో జిల్లాను అత్యుత్తమ ఫలితాలను సాధించుటకు గత కొన్ని రోజుల నుండి ప్రణాళికా ప్రకారం విద్యాశాఖ ముందుకు వెళ్లిందని అందుకు అనుకూలంగా చర్యలు తీసుకొని ప్రతీ సబ్జెక్టు వారీగా విద్యాబోధనలు అందించడం జరిగిందని అన్నారు, రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు, వసతి గృహం లోని కిచెన్ షెడ్డు, తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు, భోజనం సిద్ధం చేసే వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం వడ్డించాలని సూచించారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య



కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లవారీగా తగిన మందులు ఓఆర్ఎస్ సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే స్పందించాలని, తీవ్రమైన ఎండల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామ పంచాయతీలు మున్సిపల్ వారిగా విస్తృత ప్రచారం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు, మందుల స్టాక్ రిజిస్టర్, హాజరు వివరాలను, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను తనిఖీ చేసి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,

# ఢిల్లీలో ఎంపీ అరవింద్‌ను కలిసిన ఎడపల్లి బిజెపి నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





నిజామాబాదు ఎంపీ అర్వింద్ ని ఢిల్లీలోని ఆయన నివాసంలో జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు కందగట్ల రాంచందర్ మర్యాద పూర్వకంగా కలిసి ఎడపల్లిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి, బ్రాహ్మణ వైకుంఠ ధామం ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు రజక సంఘం భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా బొకే శాలువాలతో ఆయనను సన్మానించారు. దీనికి సాను కూలంగా స్పందించిన ఎంపీ ధర్మపురి అర్వింద్ త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎంపిని కలిసిన వారిలో మండల బిజెపి ఉపాధ్యక్షులు శివ చైతన్య బూతు అధ్యక్షులు కంజరి ప్రదీప్ కుమార్ ఉన్నారు.

# 'భట్టి' బడ్జెట్ బోగస్

### ఇది రేవంత్ తుగ్లక్ పాలనకు నిదర్శనం మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పెద్ద బోగస్ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని తిరోగమనం పట్టించేలా ఉన్న దిశానిర్దేశం లేని ఈ దిక్కుమాలిన బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న పిచ్చి తుగ్లక్ పాలనకు నిలువెత్తు నిదర్శనమని ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు.

ఆరు గ్యారెంటీల అమలుకు శాశ్వతంగా ఉప్పు పాతరేశారన్నారు. 420 హామీలను అమలుచేయడానికి నయాపైసా నిధులు కేటాయించని నకిలీ బడ్జెట్ ఏ ఒక్క వర్గానికి ఊరట నివ్వనిలేదని జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ దోపిడీకి తలుపులు తెరిచిన చేతివాటం బడ్జెట్ ఇది అని ఆయన ఆరోపించారు. యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి అయిదు లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు. తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా రూ.2500 చొప్పున ఇస్తామన్న మహాలక్ష్మీ పథకానికి బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ఆయన ప్రశ్నించారు. అంకెల గారడీతో ఆరు గ్యారంటీలకు ఎగనామం పెట్టి రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను, గిగ్ వర్కర్లను, మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని జీవన్ రెడ్డి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.



# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ టోప్పో



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్, కేసముద్రం, ఇనుగుర్తి, మండలలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఎంపికైన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు,ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఏలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని,పరీక్ష జరిగే సమయాలలో పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ల మూసివేత, 144 సెక్షన్ విధించడం, తదితర అన్ని విషయాలు సంబంధిత తహసిల్దారులు, చీఫ్ సూపర్డెంట్స్, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు, పరీక్షలు సమయాలలో ప్రమాణ సదుపాయం టైం టు టైం బస్సులు నడపాలని తెలిపారు.వేసవి కాలంలో నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మందులు, ఓ ఆర్ ఎస్, అందుబాటులో ఉండాలని సూచించారు.

# ప్రమాదాలు జరుగుతున్న స్పీడ్ బ్రేకర్లు ఊసేలేదు..

### మాకెందుకులే అనుకుంటున్న ఆర్. అండ్. బి అధికారులు

టైమ్స్ అఫ్ వార్త - గాంధారి

వరుస ప్రమాదాలు జరుగుతు ఎంతోమందిని బలగొంటున్న ఇప్పటికి ఆర్. అండ్. బి అధికారులు స్పందించడం లేదు. ఆ స్పీడ్ బ్రేకర్లు జోలికి మాకు ఎందుకు లే అన్నట్టు గా ఉంది వ్యవహార శైలి. వివరాల్లోకి వెళ్ళితే కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయి. మేజర్ గ్రామ పంచాయతీ 45జిపి లో ఉన్న మండలం గా ఉండడంతో ప్రధాన కూడలా వద్ద స్పీడ్ బ్రేకర్లు ఉంటే కనీసం వేగని స్పీడ్ బ్రేకర్ల ఉంటాయి. అని వాహన దారులు వాహనాన్ని స్పీడ్ గా ఉన్న స్లోగా చేసుకొని అదుపులోకి తెచుకుంటారు. బుధవారం తెలవారుజమున జరిగిన ఆక్సిడెంట్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మృతి చెందడం జరిగింది. ప్రధాన కూడలి ప్రధాన చౌరస్తా అయినా ఎక్కడ కనీసం స్పీడ్ బ్రేకర్ల లేనందున దాదాపు అతివేగంతో కారు రావడం తో ఈ ప్రమాదం సంబంభించడం జరిగింది. ఒకవేళ స్పీడ్ బ్రేకర్ల ఉన్నట్లు అయితే వేరేలా ఉండొచ్చు.. అధికారులకు కూడా నివేదిక పంపించాం మండల కేంద్రానికి ఏడు రంబల్ స్ట్రిప్టులు మంజూరు అయిందని తెలిపారు. కేవలం పూర్తి స్థాయిలో ఆర్. అండ్. బి అధికారుల తప్పిదం కాకపోయినా వారు ఒకవేళ స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేస్తే ఇంత ప్రమాదం జరిగేది కాదని ప్రజల వాదన..ముఖ్యంగా యువత అనవసరం గా అత్యధిక వేగం తో వాహనాలు నడపటం సరికాదని ప్రజల వాదన.. ఏది ఏమైనా యువత రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలనీ ప్రతి ఇంటి దగ్గర వారి కోసం, మీ కోసం మీ తల్లీ తండ్రులు అందరు ఎదురు చూస్తూఉంటారని మనసులో అనుకుంటే మితిమిరిన వేగం తగ్గి వారి ఇంటి వద్ద కూడా వారి కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ ఉంటారని అలోచించాలి.

# కిరాణాషాప్ దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మదన్ పల్లి గ్రామంలో కిరాణాషాప్ దగ్ధ మయ్యిందని స్థానికులు తెలిపారు. అమ్ముల నాగరాజు గ్రామం మధ్యలో గత 20 రోజులక్రితం కిరాణా షాప్ నిర్వాహంచుటకు షటర్ రెంటుకు తీసుకోని కిరాణా షాప్ నడిపించుకుంన్నాడని స్థానికులు తెలిపారు. గురువారం ఉదయం తెల్లవారు జామున దాదాపు గం 3:30 నుండి 4:00గంటల మధ్యన అగ్నిప్రమాదం జరిగిందని, కరెంట్ షార్ట్ సర్కిట్ ద్వారా జరిగిందా, ఎవరన్న గుర్తుతెలియని వారు నిప్పు పెట్టారా తెలియాల్సి ఉంది ఈ అగ్ని ప్రమాదంలో రెండు లక్షల వరకు కిరాణా సామాను దగ్ధం అయ్యిందని కిరాణాషాపు యజమాని నాగరాజు తెలిపారు.



# కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

### కానిస్టేబుల్ మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

టైమ్స్ అఫ్ వార్త - గాంధారి







కామారెడ్డి జిల్లా గాంధారిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ కానిస్టేబుల్ అక్కడికాక్కడే ప్రాణాలు కోల్పోయిన హృదయ విధారక ఘటన కామారెడ్డి జిల్లా గాంధారి లో చోటుచేసుకుంది. వివరల్లోకి వెళ్ళితే.. విధుల్లో ఉన్న పోలీస్ పెట్రోలింగ్ బైక్ ప్రక్కన నిలబడి ఉన్న కానిస్టేబుల్‌ను ఎదురుగ అతివేగంతో వస్తున్న కారు అదుపు తప్పి బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కానిస్టేబుల్ రవికుమార్ (38)అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో కానిస్టేబుల్ సుభాష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.



# అంకెల గారడీ బడ్జెట్...

### వృవసాయ, సంక్షేమ రంగాలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బీజేపీ మరిపెడ మండల మాజీ అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్ ...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

టైమ్స్ ఆఫ్ వార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ బీజేపి మరిపెడ మండల మాజీ అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్లో బడుగు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, మహిళలు, నిరుద్యోగ యువత కోసం తగిన విధంగా నిధులు కేటాయించలేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయ, సంక్షేమ రంగాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. గత బడ్జెట్లో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండానే, కొత్త బడ్జెట్లో ఆశాజనకమైన కేటాయింపులు లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్, వృత్తి నైపుణ్య అభివృద్ధి కోసం సరైన నిధులు కేటాయించలేదని విమర్శించారు. కుల వృత్తులపై ఆధారపడిన దళితులు, గొల్ల కురుమలు, ముదిరాజులు, గంగపుత్రులు, గౌడ కార్మికులు, చేనేత వృత్తిదారులు, బీడీ కార్మికులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, చిన్న, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం తగిన నిధులు కేటాయించలేదని బింగి రమేష్ యాదవ్ అన్నారు. పేదల కోసం కేవలం పత్రాలపై మాత్రమే ప్రణాళికలు కనిపిస్తున్నాయని, అమలు విషయంలో స్పష్టత లేదని తెలిపారు. బిజేపీ పార్టీ ఈ బడ్జెట్ను పూర్తిగా పేదలను విస్మరించి నదిగా చూస్తోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బింగి రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999